మౌనంలో మాటై రానా మనసంతా నేనైపోనా
వేకువలో తూరుపులా నీ కోసం నేనున్నా
తూరుపులో వేకువలా నాకోసం రావేలా

వెన్నెల్లోన మౌనం నన్నే అడిగింది ఏమైంది నీకంటూ
గుండెల్లోన కడలి అలలై ఎగసింది ప్రేమంటే నువ్వంటూ
ఈ రేయిలోన నేను నిలువలేక ఏ వెలుగులేక నేను గడుపలేక

ఓ నిమిషమైన నిను విడువలేక నీ ఎదుట నన్ను నేను దాచలేక
నా నిదురనైన నిను మరువలేక నా కలలలోన నిన్ను కలవలేక
ఓ క్షణము అయిన నీ తోడు కోరి నేను ఉన్నా

వెన్నెలలోన మౌనం నాతో అంటుంది నువ్వు ఉంటే చాలంటూ
మౌనంలో మాటై రానా మనసంతా నిండిపోయా

వేకువలో తూరుపులా నా కోసం నువ్వు వస్తే
తూరుపులో వేకువలా నీకోసం నేనున్నా
వెన్నెల్లోన మౌనం మాటై పలికింది నువ్వంటే నేనంటూ

www.telugulyrics.org